శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## చంద్రబాబు పర్యటనలో అపశ్రుతి.. ఏడుగురి మృతి





**కందుకూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాలోని కందుకూరు పర్యటనలో బుధవారం అపశ్రుతి చోటు చేసుకుంది. ఏడుగురు తెలుగుతమ్ముళ్ల మృతిచెందారు. రాత్రిఈ సంఘటన చోటు చేసుకుంది. ఎన్టీఆర్ కూడలిలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సందర్భంలో తోపులాట జరిగింది. ఈ ఘటనలో ఒకరిపై ఒకరు తోసుకుని తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఇందులో ఏడుగురు మృతిచెందగా, మరికొందరికి ఊపిరి ఆడకపోవడంతో నడిరోడ్డుపై అపస్మారక స్థితిలో పడిపోవడంతో పక్కనే ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లి చికిత్స చేస్తున్నారు. ఈ సంఘటనలో క్షత్రగాత్రులు పెరిగే అవకాశం ఉంది. ఈ సంఘటనలో అమ్మవారిపాళేనికి చెందిన చిన్నకొండయ్య, కందుకూరు పట్టణం గుర్రం వారిపాళేనికి చెందిన కాకుమాని రాజా మృతిచెందారు. మిగిలిన మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. దీంతో చంద్రబాబు తన ప్రసంగాన్ని నిలిపివేసి వైద్యశాలకు వెళ్లి క్షత్రగాత్రులను పరామర్శించారు. మృతిచెందిన కుటుంబాలకు పార్టీ తరపున ఒక్కో కుటుంబానికి 25 లక్షల రూపాయలు ప్రకటించారు.

## ఎమ్మెల్యే, పోలీస్ వేధింపులకు తాళలేక టిడిపి నేత పైడి హర్ష ఆత్మహత్యాయత్నం




**కావలి, డిసెంబరు 28 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, పోలీసుల వేధింపులకు తాళలేక బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన తెలుగుయువత నెల్లూరు జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు పైడి హర్ష ఎమ్మెల్యే నివాసం వద్ద పురుగు మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం మధ్యాహ్నం తీవ్ర సంచలనం సృష్టించింది. స్థానికులు గుర్తించి కావలి డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు వైద్యశాలకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి నేతలు హుటాహుటిన వైద్యశాలకు పరుగులు తీశారు. వైద్యశాలలో అపస్మారకస్థితిలో పడి వున్న పైడి హర్షను చూసిన ఆయన తల్లి, భార్య, కుటుంబ సభ్యుల రోదనలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. దీంతో టిడిపి నేతలు ఉద్వేగానికి లోనయ్యారు. కావలి డిఎస్పీ,సిఐలు, ఎస్ఐలు వైద్యశాలకు తరలి వెళ్లారు. పైడి హర్ష పరిస్థితి విషమంగా వుందన్న వైద్యులు చెప్పడంతో నెల్లూరు వైద్యశాలకు తరలించారు. అంబులెన్స్‌లో పోలీసులు ఎక్కడంతో టిడిపి నేతలు మండిపడ్డారు. పోలీసుల అవసరం తమకు లేదని అంబులెన్స్ నుంచి దిగిపోవాలని కేకలు వేయడంతో పోలీసులు దిగిపోయారు. నెల్లూరు వైద్యశాల వద్ద పోలీసులు ఓవరాక్షన్ చేస్తే మంచిపద్ధతి కాదని బీద రవిచంద్ర హెచ్చరికలు చేశారు.

**పైడి హర్ష సెల్ఫీ వీడియో...**

ఒక దళితుడుగా రాజకీయాల్లో తిరగడం నేరమా...కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పినట్లు వైసిపి పార్టీలో చేరలేదని తనపై రౌడీషీట్ ఓపెన్ చేయించారని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన తెలుగు యువత నేత పైడి హర్ష సెల్ఫీ వీడియో తీవ్ర సంచలనం సృష్టించింది. తనను ఆర్థికంగా వేధించి పోలీసుల చేత తన కడుపు కొట్టించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దళిత జాతి ఏకం కావాలని ఆ సెల్ఫీ వీడియోలో పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వత్తిడులకు తలొగ్గి పోలీసులు చేసిన అరాచకాలను సెల్ఫీ వీడియో ద్వారా పైడి హర్ష బయటపెట్టడంతో తీవ్ర సంచలనం సృష్టించింది.

## పోలీసులు బరి తెగించి ప్రవర్తిస్తున్నారు



పోలీసులు మరి బరి తెగించి ప్రవర్తిస్తున్నారని, మీకు పెళ్లాం, బిడ్డలు వున్నారన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసం వద్ద తెలుగుయువత నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు పైడి హర్ష పురుగుల మందు సేవించి బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆయనను కావలి ప్రభాకర్‌నాయుడు వైద్యశాలకు తరలించారు. అపస్మారక పరిస్థితులలో వైద్యశాలలో వున్న పైడి హర్షను చూసి బీద రవిచంద్ర చలించిపోయారు. పైడి హర్ష వీడియో రికార్డులు పరిశీలించడంతో బీద మీడియాతో మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రూరల్ సిఐ రాజేష్, బిట్రగుంట ఎస్ఐ వేధింపులకు తాళలేక, తట్టుకోలేక తెలుగుయువత నేత పైడి హర్ష పురుగు మందు సేవించి ఆత్మహత్యాయాత్నానికి పాల్పడటం ఆందోళనకు గురి చేస్తుందన్నారు. పైడి హర్ష ప్రాణాలకు ముప్పు వాటిల్లితే కావలి ఎమ్మెల్యే, పోలీసులు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు. వైసిపి పార్టీలో చేరి కండవ వేసుకోకపోతే కాల్చేస్తామని పోలీసులు బెదిరించడం వ్యవస్థకే సిగ్గుచేటన్నారు. ఎంత మంది కాలుస్తారో రావాలని ఆయన పోలీసులకు సవాళ్లు విసిరారు.పది రోజులుగా పైడి హర్ష భార్య తన భర్తకు ప్రాణహాని వుందని కాపాడాలని తనకు ఫోన్ చేసిందన్నారు. డిఎస్పీ దగ్గరకు వెళుదామని చెప్పడం జరిగిందన్నారు. డిఎస్పీ సకాలంలో అందుబాటులో లేకపోవడంతో జాప్యం జరిగిందన్నారు. దీంతో పోలీసుల వేధింపులు తాళలేక పురుగు మందు సేవించి ఎమ్మెల్యే ఇంటి వద్ద ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. గత కొన్ని రోజులుగా నీ మీద రౌడీషీట్ వుందని రోజు రూరల్ స్టేషన్‌కు రావాలని, సంతకం పెట్టాలని సిఐ రాజేష్ బెదిరించాడన్నారు. దళితులంటే అంత చిన్నచూపా అంటూ ప్రశ్నించారు. బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన పైడి హర్ష దళితుడని, పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారన్నారు. వైసిపి మూడున్నర సంవత్సరాల పాలనలో అతనిపై కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కక్ష పెట్టుకొని పోలీసులను అడ్డంపెట్టుకొని వేధింపులకు దిగజారాడన్నారు. గతంలో కావలిలో డిఎస్పీగా పనిచేసిన ప్రసాదరావు తెలుగుయువత నేత పైడి హర్షాను బెదిరించి ఎమ్మెల్యే నివాసానికి తీసుకెళ్లి మోకాల దండ వేసి ఎమ్మెల్యే కాళ్ళకు దండం పెట్టించిన చరిత్ర ఈ పోలీస్ అధికారులకే దక్కిందన్నారు. ఈ ఏడాది జూన్ మాసం 29వ తేది రౌడీషీట్ ఓపెన్ చేశామని హర్షాను రూరల్ సిఐ రాజేష్ రోజు ఇటీవల బెదిరిస్తున్నాడన్నారు. తాము 15 సంవత్సరాల పాటు అధికారంలో వున్నామన్నారు. 30 సంవత్సరాల పాటు రాజకీయాలు సాగిస్తున్నామన్నారు. ఎవరు ప్రేరేపించినా తొందర పడవద్దని సర్దుబాటు దోరణిలో వుండాలని కార్యకర్తలకు నచ్చజెప్పుతున్నామన్నారు. కొత్తగా వచ్చిన డిఎస్పీ వెంకట రమణ పెద్ద మనిషి అని తెలుసుకున్నామన్నారు. ఆయన దృష్టికి ఈ పోలీసుల ఓవరాక్షన్ తెలియజేద్దామని అనుకునే లోపల ఈ సంఘటన జరిగిందన్నారు. అంతేతప్ప భయపడి కాదని హద్దు మీరితే పోలీసులకు సరైన జవాబు చెబుతామని బీద తనదైన శైలిలో హెచ్చరికలు చేశారు.

**మొన్న కరుణాకర్, ఉదయగిరి నారాయణ, నేడు పైడి హర్ష:**

ఈ వైసిపి అరాచక పాలనలో దళితులైన ఉదయగిరి నారాయణ హత్యకు గురైతే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపట్టి ఆ కుటుంబానికి న్యాయం చేయడం జరిగిందని బీద రవిచంద్ర తెలిపారు. అలాగే ముసునూరులో కరుణాకర్‌ని కావలి ఎమ్మెల్యే, పోలీసులు హత్య చేశారని ఆ యువకుడు వైసిపికి చెందిన దళిడుడైనప్పటికీ తెలుగుదేశం పార్టీ ఆ కుటుంబానికి అండగా నిలిచి రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టి కుటుంబాన్ని ఆదుకున్నామన్నారు. నేడు దళితుడైన టిడిపి యువనేత పైడి హర్ష కావలి ఎమ్మెల్యే, పోలీసులు వేధింపులకు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. ఈ దళితుల కుటుంబాల ఆక్రందన వైసిపి అరాచకాలకు పరాకాష్ట అన్నారు.కావలి ఆర్డీవో శీనానాయక్ ఎస్టీ కులానికి చెందిన వాడైనా ఎస్టీలకు అన్యాయం చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ఆయన తన జాతికి న్యాయం చేయాలని హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, మహిళా రాష్ట్రనేత తాళ్ళపాక అనూరాధ, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు బొట్లగుంట శ్రీహరినాయుడు, గుత్తికొండ కిషోర్, మన్నవ రవిచంద్ర, ఏగూరు చంద్రశేఖర్, కాకి ప్రసాద్, మొగిలి కల్లయ్య, టిడిపి పార్టీ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత మెగా జాబ్ మేళా

**వెంకటాచలం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** సంయుక్త ప్రాంతీయ కేంద్రం (సిఆర్‌సి) నెల్లూరు 7వ వార్షికోత్సవం సందర్భంగా జనవరి 3వ తేదీ నుంచి సంయుక్త ప్రాంతీయ కేంద్రం నందు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నెల్లూరు, ఇతర జిల్లాలో ఉన్నటువంటి దివ్యాంగులకు ఉచిత మెగా జాబ్ మేళా నిర్వహించబడును. ఈ సదవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులందరూ వినియోగించుకోవాల్సిందిగా సీఆర్‌సీ సంస్థ డైరెక్టర్ రాజ్ మణిపాల్ తెలిపారు. మరిన్ని వివరాలకు 8125359257, 9652690957 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# కిక్కిరిసిన కందుకూరు.. చంద్రబాబుకు నీరాజనం




**కందుకూరు డిసెంబరు 28 (ప్రభాతవార్త)** తెలుగుదేశం అధినేత చంద్రబాబు పర్యటన కందుకూరు పురవీధులన్ని కిక్కిరిసి పోయాయి. అధినేత వస్తుండటంతో తెలుగుదేశం నేతలు భారీగా జనసమీకరణ చేశారు. దీంతో కందుకూరు నలుమూలల తెలుగుదేశం కార్యకర్తల తో నిండిపోయింది. మరో వైపు నేతలందరూ కలిసి చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. కందుకూరులో జనం చంద్రబాబుకు నీరాజనం పలికారు. దాదాపు నాలుగుగంటల పాటు పురవీధుల్లో భారీ జనసందోహం మధ్య ర్యాలీ కొనసాగింది. సాయంత్రం నాలుగున్నర ప్రాంతంలో టంగుటూరు టోల్ ప్లాజా వద్ద చంద్రబాబు కాన్వాయ్‌ను నిలిపి ప్రకాశం, నెల్లూరు జిల్లా నేతలు స్వాగతం పలికారు. అక్కడి నుండి సింగరాయకొండ జాతీయ రహదారి మీదుగా కందుకూరు వచ్చారు. మధ్యలో ఓగూరు వద్ద టిటిడి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సినీయర్ నేత చల్లా శ్రీనావాసరావు చంద్రబాబుకు భారీ గజమాలతో సత్కరించి ఆహ్వానించారు. తదుపరి ర్యాలీతో పట్టణ సమీపంలోని మహదేవపురం కూడలిలో మహిళలు ఎదురెళ్లి హారతులిచ్చారు. అనంతరం దివి కొండయ్య చౌదరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుండి పోస్టాఫిసు సెంటర్‌మీదుగా వేలాది మంది జనసమూహంతో ఎన్‌టిఆర్ సర్కిల్ వద్దకు వచ్చారు. అక్కడ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. తదుపరి పామూరు రోడ్డులో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దాదాపు పట్టణంలోనే రెండు కిలోమీటర్లు మేర తెలుగుదేశం కార్యకర్తలు రోడ్డుపై నిలబడ్డారు. చంద్రబాబును చూడటానికి నియోజకర్గం నుంచి వచ్చిన తెలుగుదేశం శ్రేణులతో పాటు పట్టణంలో వివిధ ప్రాంతాల వాసులు రోడ్లుకు ఇరువైపుల నిలచి చంద్రబాబు రాకను స్వాగతించారు. మిద్దెలు మేడలు పైన నుంచున్న వారికి అభివాదం చేశారు.

**ఘనస్వాగతం....**

తెలుగుదేశం నేతలు చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. కందుకూరు పర్యటనలో నేతలు అందరూ ఒకతాటిపై వచ్చి అధినేతకు అపూర్వ స్వాగతంతో ఆహ్వానించారు. 15 కిలోమీటర్లు మేర భారీ ర్యాలీ చేశారు. ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు జనసమీకరణోల సఫలీకృతమయ్యారు. అలాగే యువనేత ఇంటూరి రాజేష్ ఎదురెళ్లి అధినేతకు స్వాగతం పలకడం గమనార్హం. కాగా శాసన సభ్యులు డోలా బాలాంజనేయులు, అనగాని సత్యప్రసాద్, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాజీ శాసన సభ్యులు పోతుల రామారావు, దివి శివరామ్, దామచర్ల జనార్ధన్, ఉగ్ర నరసింహారెడ్డి, బిసి జనార్ధన్ రెడ్డి, శాసన మండలి సభ్యులు మంతెన సత్యనారాయణ రాజు, నెల్లూరు నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీదా రవిచంద్ర, దామచర్ల సత్య, కంచర్త శ్రీకాంత్, కంచర్ల సుధాకర్, చల్లా శ్రీనివాసరావు కందుకూరు తెలుగుదేశం నేతలు అధినేతను ఘనంగా ఆహ్వానించడం జరిగింది.

## రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా

**పొదలకూరు డిసెంబర్ 28 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో ఇటీవల జరిగిన వరస హత్యలు దృష్టిలో వుంచుకొని రౌడీ షీటర్ల కదలకలపై ప్రత్యేక నిఘా పెట్టామని దీంతో జిల్లాలో నేరాలు అదుపులో ఉన్నాయని గుంటూరు రేంజి డిఐజి త్రివిక్రమ్ వర్మ తెలిపారు.నెల్లూరు జిల్లా పొదలకూరు సర్కిల్ కార్యలయాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు.సాదరణ తనీఖిలలో భాగంగానే ఈ తనీఖి చేపట్టినట్లు విలేఖర్లతో మాట్లాడుతు ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో క్రైమ్ అదుపులో ఉందని అన్నారు. అలాగే హత్య లు పోక్స్ హత్యాయత్నంకి సంబంధించిన చార్జి సీట్లు దాఖలు చేశామన్నారు.గజాయి,మాదక ద్రవ్యాలు,అసాంఘిక కార్యక్రమాలను ఉక్కుపాదంతో అణిచి వేస్తామన్నారు.ఎక్కువగా హత్యలు, పోక్స్ కేసు నిందుతల కదలికలపై 498 కేసులు పై దృష్టి పెట్టామని ఇందుకోసం గ్రామస్థాయిలో మహిళా పోలీసులు వాటిపై చోరవచూపేలా బాద్యతగా ఉండాలని అన్నారు.అలాగే మనిలోన్‌యాప్స్ సైబర్ క్రైంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.రేంజి పరిధిలోని 5 జిల్లాలో ఒక్కోక్క జిల్లాలో రెండుసార్లు చొప్పున ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని క్రైం రేటు నెలనెలకు తగ్గేలే చూస్తున్నామని అన్నారు.నెల్లూరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ,కావలి పోలీస్‌స్టేషన్‌లో క్రైం ఎక్కువగా ఉందని అన్నారు.అలాగే మహిళా రక్షణకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటానమని అన్నారు.దిశాయాప్ చక్కగా పనిచేస్తుందని అందులో నెల్లూరు మరింత సమర్ధవంతగా ఉందని అన్నారు.ఇతరప్రాంతాలలో కూడా పోలీస్ మీటింగ్‌లలో దిశా అమలు గురించి నెల్లూరు ప్రస్తావన వస్తుందంటు అభివర్ణించారు.సెల్‌పోన్‌లకు వచ్చే లింకులు క్లిక్ చేయవద్దని తద్వారా ఆర్దికంగా నష్టపోతారని సూచించారు. డిఐజి వెంట ఎస్‌పి విజయరావు,ఎఎస్‌పి హిమవతి, పొదలకూరు సిఐ,ఎస్ఐ తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం

**నెల్లూరు అర్బన్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** పేదలకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, ఆ పథకాల అమలుకు సంబంధించి విరివిగా రుణాలు మంజూరు చేసే వారికి ఆర్థిక స్వాలంభన కల్పించేలా బ్యాంంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లా సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు అధ్యక్షతన జరిగింది. తొలుత డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్‌కుమార్, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా బ్యాంకుల కార్యకలాపాలను వివరిస్తూ, జిల్లాలో వివిధ బ్యాంకులకు సంబంధించి మొత్తం 385 బ్రాంచ్‌లు పని చేస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో 144 బ్రాంచ్‌లు, సెమీ అర్బన్ ప్రాంతంలో 139 బ్రాంచ్‌లు పని చేస్తున్నాయని, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించి ఆయా బ్యాంకుల వారీగా, బ్రాంచ్‌ల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, పథకాల అమలులో బ్యాంకులు తప్పనిసరిగా భాగస్వాములై ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది రెండవ త్రైమాసికంలో సాధించని లక్ష్యాలను కూడా అధిగమించాలని జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు బ్యాంకు అధికారులను ఆదేశించారు. రైతులకు లబ్ధి చేకూరేలా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆర్‌బీఐ సూచనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కౌలు రైతులకు, ఎస్సీ, ఎస్టీ మహిళలకు విరివిగా రుణాలు మంజూరు చేసి వారు ఆర్థిక స్వాలంభన సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. ముద్ర, టిడ్కో గృహాలకు రుణాలు, వ్యవసాయ, విద్య, ఎంఎస్ఎంఈ తదితర రుణాల మంజూరులో లక్ష్య సాధనలో కొన్ని బ్యాంకులు వెనుకబడి ఉన్నాయని, సంబంధిత బ్యాంకులు త్వరగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలన్నారు. జిల్లాలో 97 శాతం మేర బ్యాంకు సేవలు డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి కావడం జరిగిందని, ఈ నెలాఖరు నాటికి నూటికి నూరు శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యేలా బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. స్వనిధి దరఖాస్తుల పెండింగ్‌ను నిబంధనల ప్రకారం క్లియర్ చేయాలని బ్యాంకులకు సూచించారు. వచ్చే మీటింగ్ నాటికి మరికొంత పురోగతితో రావాలని బ్యాంకర్లకు సూచించారు. డీఆర్‌డీఏ, మెప్మాల ద్వారా స్వయం సహాయక సంఘాలకు అందజేస్తున్న రుణాల మంజూరు విషయంలో బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు నవరత్నాలు, పేదలందరికి ఇళ్ల కార్యక్రమానికి సంబంధించి స్వయం సహాయక సంఘాలకు రూ.35వేల అదనపు రుణ సదుపాయంపై బ్యాంకర్లు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అగ్రి ఇన్‌ఫ్రా కింద నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు విరివిగా రుణాలు మంజూరు చేయడం పట్ల ఎన్‌డీసీసీ బ్యాంకు సీఈవో శంకర్‌బాబును, జిల్లా సహకార శాఖాధికారి తిరుపాల్‌రెడ్డిలను జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు ప్రత్యేకంగా అభినందించారు.



## చంద్రబాబు పర్యటనను ప్రజలు విజయవంతం చేయాలి



**కావలి, డిసెంబరు 28 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 12 సంవత్సరాల తర్వాత కావలి పట్టణానికి వస్తున్న దృష్ట్యా ప్రజలు వేలాదిగా తరలివచ్చి స్వాగతం పలికి జయప్రదం చేయాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. ఈ నెల 29వ తేది సాయంత్రం 4 గంటలకు కావలి పట్టణ ఉత్తర శివార్లలోని మద్దూరుపాడు బైపాస్ రోడ్డు దగ్గర స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. 4.30 గంటలకు బాష్యం పాఠశాల నుండి జాతీయ రహదారిపై చంద్రబాబు రోడ్‌షో వుంటుందన్నారు. సాయంత్రం 5.30 గంటలకు కావలి పట్టణ నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహ సెంటర్‌లో చంద్రబాబు బహిరంగ సభ వుంటుందన్నారు. 'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి' అన్న కార్యక్రమం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. రాత్రి 7.30 గంటలకు కావలి బృందావనం కళ్యాణ మండపంలో బస చేస్తారన్నారు. 30వ తేది 11 గంటలకు బృందావనం కళ్యాణ మండపంలో బిసి,ఎస్సీ నాయకులతో ముఖాముఖి కార్యక్రమం వుంటుందన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి 2.45 నిమిషాలకు దామవరంలో ఎయిర్‌పోర్టుకు శంఖుస్థాపన చేసిన స్థలాన్ని పరిశీలిస్తారన్నారు. 3.30 గంటలకు కోవూరు నియోజకవర్గానికి వెళ్తారన్నారు. కావలి నియోజకవర్గంలోని ప్రజలు వేలాదిగా తరలివచ్చి చంద్రబాబుని ఆశీర్వదించాలని మాలేపాటి కోరారు.

## పోలేరమ్మ ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

**అల్లూరు, డిసెంబరు 28 ప్రభాతవార్త** అల్లూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శ్రీ పోలేరమ్మ ఉత్సవ ఏర్పాట్లపై బుధవారం కావలి ఆర్డీవో శీనానాయక్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్, వైద్య, మున్సిపాల్టీ, పోలీస్, దేవాదాయ శాఖల అధికారులతో మాట్లాడారు. జనవరి 3వ తేది జరిగే శ్రీ గంగమ్మ, శ్రీ కళుగోళమ్మ, శ్రీ పోలేరమ్మ ఉత్సవానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం, మంచినీరు, విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. తహశీల్దార్ చెంచయ్య, ఎంపిడివో శ్రీదేవి, కమిషనర్ పణికుమార్, దేవస్థాన ఇవో చిట్టిబాబు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విఎస్‌యులో రాష్ట్ర స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రాం




**వెంకటాచలం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సంయుక్తంగా రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలల్లో ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్‌కు ఎడ్యుకేషనల్ స్కిల్ మరియు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వీఎస్‌యు రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి తెలిపారు. అనంతరం రిజిస్ట్రార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇంటర్న్‌షిప్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు స్కిల్ ఓరియెంటేడ్‌గా తీర్చిదిద్దేందుకు మంచి అవకాశమని రిజిస్ట్రార్ తెలిపారు. ఎడ్యుకేషనల్ స్కిల్ మరియు ఇంటర్న్‌షిప్ మీద ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్‌కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి అడ్వకేట్ కన్సల్టెంట్ డాక్టర్ సి.వి.ఎస్.భాస్కర్, టెక్నికల్ కోఆర్డినేటర్ ఎ.దినేష్, టీమ్ మెంబర్ దీక్షిత, శివకుమార్, నోడల్ ఆఫీసర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

**సైదాపురం, డిసెంబరు 28, పభాతవార్త:** నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో బుధవారం జరిగిన అండర్ -14 త్రోబాల్ జిల్లా జట్టు ఎంపికలో మండల కేంద్రమైన సైదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు మల్లి మేఘన, ఎల్లసిరి పావనిలు త్వరలో కర్నూలు జిల్లా నంద్యాలలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు పార్వతమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారికి విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## మద్యం దుకాణాలు తనిఖీ చేసిన అధికారులు



**సీతారామపురం డిసెంబర్ 28 ప్రభాతవార్త:** ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేసే సిబ్బంది ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని నెల్లూరు టౌన్ ,కోవూరు సర్కిల్‌కి చెందిన ప్రోబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ ఎన్‌వి రాఘవయ్య హెచ్చరించారు.బుధవారం మండలంలోని రెండు ప్రభుత్వ మద్యం దుకాణాలలో ఆయన ఆకస్మిక తనీకి నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతు జిల్లా ప్రోబిషన్ అండ్ ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఆదేశాల ప్రకారం రావూరు,ఉదయగిరి సర్కిళ్లకు సంబంధించి ప్రభుత్వ మద్యం దుకాణాలలో క్రాస్ చెకింగ్ చేస్తున్నామని అందులో భాగంగా బుధవారం ఉదయగిరి సర్కిల్ పరిధిలో ప్రభుత్వ మద్యం దుఖాణాలను తనీఖి చేసినట్లు తెలిపారు.మద్యం బాటిళ్లను ఎంఆర్‌పి కంటే ఎక్కువకు అమ్మరాదని,అలా అమ్మిన వారిపై చర్యలు తప్పవని అన్నారు.బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే వారి వివరాలను వెంటనే అధికారులకు తెలియజేయాలని అన్నారు.స్థానికంగా ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాలలో రికార్డులు నగదు, సక్రమంగా ఉన్నాయని అన్నారు.మరలా కోవిడ్ వ్యాప్తి చెందుతున్న నేపద్యంలో సిబ్బంది మాస్కులు ధరించిలాని పలు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈకార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

## టివిఎస్ ట్రస్ట్ క్యాలెండర్‌ని ఆవిష్కరించిన డాక్టర్ నాయుడు



**కావలి రూరల్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** టివిఎస్ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ని ప్రజా వైద్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ టివిఎస్ ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు ఆయన తండ్రి జ్ఞాపకార్ధం సేవ చేయాలనే ఉద్దేశంతో ట్రస్ట్‌ను స్థాపించారన్నారు. ఈ ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి అభిమానాన్ని చూరగొన్నదని తెలిపారు. కొవిడ్ కష్టకాలంలో ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేశారన్నారు. ఇటువంటి సేవలు అందిస్తున్న ట్రస్ట్ క్యాలెండర్‌ని నా చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఈ ట్రస్ట్‌కు నా సంపూర్ణ సహకారం ఎల్లవేళలా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టివిఎస్ ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు, సెక్రటరీ గాదంరెడ్డి హరనాథ్, కోశాధికారి వేములపాటి మాధవ, బీస్ గౌరవాధ్యక్షులు నాగిశెట్టి శ్రీనివాసరావు, కావలి స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## బిటెక్ విద్యార్థి వైద్య ఖర్చులకు 16 వేలు ఇచ్చిన వనితా లెజండ్స్




**కావలి, డిసెంబరు 28 ప్రభాతవార్త:** కావలి పట్టణ విట్స్ కళాశాలలో 2వ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థి ఎస్.కె.సందాని రోడ్డు ప్రమాదంలో చిక్కుకొని చెన్నై విజయా వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కావలి వాసవీ క్లబ్ వనితా లెజండ్స్ సభ్యులు ఈ విద్యార్థి వైద్య ఖర్చులకు బుధవారం 16 వేల రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కావలి వాసవీ క్లబ్ వనితా లెజండ్స్ అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షి, కార్యదర్శి ఇన్నమూరి హేమలత, సభ్యులు నల్లూరి లక్ష్మి, అమరా కామాక్షి, సూరిశెట్టి సుమలత, పెండ్యాల జ్వాలాకుమారి, బి.వి.శ్రీలక్ష్మి, జి.నివాస, అమరా విజయాలతో పాటు ఎస్.జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ వనితా లెజండ్స్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆటోని ఢీకొట్టిన కారు...నలుగురికి గాయాలు



**మనుబోలు, డిసెంబరు 28 ప్రభాతవార్త:** చెన్నై-కలకత్తా 16 నెంబర్ జాతీయ రహదారిపై కొమ్మలపూడి-జడ్లకొండూరు సత్రం మధ్య బుధవారం ఆటోను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో వెళ్తున్న కుటుంబ సభ్యులు ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ఆటో బోల్తా పడింది. కారు కూడా రోడ్డు పక్కన పొలాల్లో దూసుకెళ్లింది. కారు డ్రైవర్ దివాకర్ ఎడమకాలుకు గాయమైంది. రాజేష్, లక్ష్మి, రమణయ్య ఆయన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ఆటోలో గూడూరుకు బయలుదేరారు. నెల్లూరు నుంచి తిరుపతి వెళుతున్న కారు లారీని తప్పించే ప్రయత్నంలో ఆటోను ఢీకొట్టింది. ఆటో రోడ్డు పక్కన బోల్తా పడగా కారు పొలంలోకి దూసుకెళ్లింది. ఆటోలో వున్న నలుగురు కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న అంబులెన్స్ గాయపడిన వారిని నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకలు



**వింజమూరు,డిసెంబర్28ప్రభాతవార్త:** జాతీయ కాంగ్రెస్‌పార్టీ 137వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం వింజమూరులో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి మద్దూరు రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శివాలయం సెంటర్ మండపం వద్ద ఆవిర్భావ కేక్‌ను రాజగోపాల్‌రెడ్డి కేక్ కట్‌చేశారు. ఈసందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భవించి 137సంవత్సరాలు అయ్యిందని , దేశానికి స్వాతంత్ర్యం సాధించిన పార్టీ కాంగ్రెస్‌పార్టీనేనన్నారు. మహాత్మాగాంధీ నేతృత్వంలో జవహర్‌లాల్‌నెహ్రూ, సర్దార్‌వల్లభాయిపటేల్ ,మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఆమె తనయుడు రాజీవ్‌గాంధీలు కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ద్వారాపేదలకు ఎన్నో సేవలు అందించారన్నారు. కాంగ్రెస్‌పార్టీతోనే దేశాభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు వారధిగా వ్యవహరించాలి



**చేజర్ల,డిసెంబర్28ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పథకాలన్నీ పేదలకు నేరుగా అందేలా వాలంటీర్లు చూడాలని ఆత్మకూరు నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సిపి పరిశీలకులు గురుమోహన్ పేర్కొన్నారు. బుధవారం చేజర్లలో ఏర్పాటు చేసిన వాలంటీర్లు, కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి , ప్రజలకు మధ్య వారధిలాంటివారు వాలంటీర్లు అన్నారు. పార్టీలతో , వర్గాలతో పనిలేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా వాలంటీర్లు పని చేయాలన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాలంటీర్ వ్యవస్థకు మచ్చతీసుకురాకుండా వాలంటీర్లకు కేటాయించిన పనులను చేసుకోవాలన్నారు. కన్వీనర్లు గ్రామాల్లో అభివృద్ధి పనులు అర్హులందరికీ అందేలా చూడడం , ప్రభుత్వ పథకాలు వినియోగమవుతున్నాయా అని పరిశీలించాలన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసి రానున్న ఎన్నికల్లో సంపూర్ణ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారధి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, చేజర్ల పిఎసిఎస్ అధ్యక్షుడు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, వావిలేరు సర్పంచ్ గోనుగుంట రాంబాబు, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు , పార్టీకార్యకర్తలు , వాలంటీర్లు సమావేశంలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి విజేతగా నిలిచిన కోలాటం బృందానికి అభినందనలు



**వింజమూరు,డిసెంబర్28ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా తిరుపతిలో నిర్వహించిన కోలాటంలో వింజమూరుకు చెందిన శ్రీవెంకటేశ్వర జానపద కోలాట బృందం రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలిచారు. బుధవారం ఎమ్మెల్యే వింజమూరుకు వచ్చిన సందర్భంగా ఆర్గనైజర్ వంగాల వెంకటేశ్వర్లు , కోఆర్డినేటర్ గువ్వల రవీంద్రరెడ్డి కోలాటబృందం ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని కలిసి సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విషయాన్ని వివరించారు. డిసెంబర్ 19,20తేదీల్లో విజయవాడలో ని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంత్రులు ఆర్‌కెరోజా, అంబటి రాంబాబు, జోగిరమేష్ ఆధ్వర్యంలో సుమారు 120బృందాల్లో విజేతగా నిలిచి లక్షరూపాయల బహుమతిని అందుకున్నారన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వింజమూరులోని కోలాటబృందం ఈప్రాంత కీర్తిని నిలిపినందుకు అభినందించారు . ఆర్గనైజర్, కోఆర్డినేటర్లను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. చిన్నారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, మాజీ సొసైటీ చైర్మెన్ మద్దూరి చిన్నికృష్ణారెడ్డి, సర్పంచ్ సృజన, నాయకులు సూరం వినోద్‌రెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, సంజీవరెడ్డి, దాట్ల కృష్ణారెడ్డి, అంకినపల్లి నర్సింహారెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు .

## టిక్కెట్టు నాదే - గెలుపు నాదే



**వింజమూరు,డిసెంబర్28ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి 2024 ఎమ్మెల్యే టిక్కెట్టు నాదే - గెలుపు నాదేనని ఎమ్మెల్యే మేకపాటి చంద్ర శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వింజమూరులోని విఆర్ ఫంక్షన్ ప్లాజాలో ఏర్పాటు చేసిన వాలంటీర్లు, కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలనతో ఉదయగిరి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి పథంలో నడుస్తుందని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ ప్రాంతానికిచెందిన కొంతమంది తనను విభేదించి టిక్కెట్టు ఇవ్వద్దని చెప్పినప్పటికీ ముఖ్యమంత్రి జగనన్న మనసులో తమకున్న స్థానం 2019 ఎన్నికల్లో నిజమైందన్నారు. ప్రస్తుతం మళ్ళీ కొంతమంది దుష్ప్రచారాన్ని చేస్తూ వారి రాజకీయ పబ్బంగడుపుకుంటున్నారన్నారు. తమ కుటుంబానికి వైఎస్ఆర్ కుటుంబం పట్ల ఎంతో విధేయతతో ఉన్నామని , అందుకే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నసమయంలో రెండుదపాలు ఎమ్మెల్యేగా, అనంతరం ఆయన తనయుడు జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో రెండుదపాలుగా ఎమ్మెల్యేగా గెలుపొందానన్నారు. మరో దపా ఎమ్మెల్యేగా గెలిచి ఈ నియోజకవర్గంలో చేపట్టాల్సిన మరింత అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో చేసి రాజకీయాల నుండి వైతొలగుతానన్నారు. కావున సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు 2024లో ముఖ్యమంత్రి వైఎస్‌జగనన్నను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఆయన కోరారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి 50కుటుంబాలను ఒక క్లస్టర్‌గా తీసుకొని ముగ్గురు పార్టీ కన్వీనర్లు ప్రతి గడపలో జగనన్న చేస్తున్న సంక్షేమం అభివృద్ధి గురించి తెలియజేయాలన్నారు. పార్టీ గెలుపుకొరకు కృషి చేయాలన్నారు . ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, మండల కన్వీనర్ రేవునూరు శ్రీనివాసులురెడ్డి, మద్దూరు చిన్ని కృష్ణారెడ్డి,మిడదాల రాజారాంరెడ్డి, గణపం పెదమాలకొండారెడ్డి , సర్పంచ్ సృజన, ఎంపిటిసి సభ్యులు పల్లాపు పురుషోత్తం, రొడ్డా కొండయ్య, మద్దూరి చంద్రశేఖర్, నీలం సంజీవరెడ్డి, అంకినపల్లి నర్సింహారెడ్డి, దాట్ల వెంకటేశ్వర్లు, చెరుకూరు మస్తాన్, జక్కం ఆదిలక్ష్మి, కోటంరెడ్డి బాపిరెడ్డి , సూరం వినోద్‌రెడ్డి, పల్లాపు ప్రసాద్ , కోడూరు సంపూర్ణ, శనివారపు రమేష్, గోచిపాతల రమణయ్య , అల్లూరి శ్రీనివాసులు, భోజనపు పద్మ, భోజనపు గోపి తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వేను రైతులు సద్వినియోగంచేసుకోవాలి



**వింజమూరు,డిసెంబర్28ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకొని భూ హక్కులను పొందాలని ట్రైనీ కలెక్టర్ విద్యాధరి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని జనార్ధనపురం,ఎ.కిస్తీపురం, నందిగుంట గ్రామాల్లో గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగబోయే రీసర్వేలో భూ యజమానులు ఖచ్చితంగా పేర్లు నమోదు చేసుకొని డాక్యుమెంట్లు సర్వే సమయంలో భూమికి సంబంధించిన రిజిస్టర్ కొనుగోలు పత్రాలు , జెరాక్స్, అగ్రిమెంట్లు, సాదా బైనామా, క్రమబద్ధీకరణకు ఫారం-10లో గ్రామ సచివాలయంలోనమోదు చేసుకోవాలన్నారు. అలాగే భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకాల జెరాక్స్, రేషన్, ఆధార్, బ్యాంక్ అకౌంట్, అడంగల్ , 1బి జెరాక్స్‌లను అందించాలన్నారు. ఫోటోలు కూడా అందించి గ్రౌండ్ వాలిడేషన్ సమయంలో సిబ్బందికి సహకరించాలన్నారు.తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు,డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ శిరాజ్, సర్వేయర్ ఖాదర్‌హుసేన్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .

## సకాలంలో సరుకులు పంపిణీ చేయాలి



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని రెండు చౌక దుకాణాలను బుధవారం జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆజాదీ కా అమృత్ వమోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ఉచిత బియ్యాన్ని కార్డుదారులకు సకాలంలో అందించేలా దుకాణదారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దుకాణం ప్రభుత్వం నిర్దేశించిన వేళలతో పాటు సరుకులను సకాలంలో కార్డుదారులకు అందించేలా డీలర్లు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు కార్డుదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ కృష్ణప్రసాద్ ఉన్నారు.

## వైకుంఠ ద్వార దర్శనానికి ఆహ్వానం



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వారదర్శనానికి జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబును వారి క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానం చైర్మన్ ఇలపాక శివకుమార్ ఆచారి, ఈవోడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 2023-24 అఫిలియేషన్ ఫీజు చెల్లించకుంటే అనుమతులు రద్దు



**నెల్లూరు,డిసెంబరు27 ప్రభాతవార్త-విద్య:** 2023-24 అకడమిక్ సంవత్సరానికి సంభందించిన జిల్లాలోని 19 జూనియర్ కళాశాలలు అఫిలియేషన్ ఫీజు చెల్లించలేదని ఇంటర్‌బోర్డు ప్రాంతీయపర్యవేక్షణ అధికారి టి.వరప్రసాదరావు ప్రభావార్తకు తెలిపారు. నగరంలోని కొండాయపాల్లెంలో గల నారాయన శ్రీచైతన్య జూనియర్ కళాశాల, చంద్రారెడ్డి జూనియర్ కళాశాల, స్టోన్‌హౌస్‌పేటలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల, బుచ్చిలోని జెజవాడ బుజ్జమ్మ కళాశాల, వింజమూరు ఎంఎస్ఆర్ కళాశాల, సూళ్లూరుపేటలోని నారాయన కళాశాల, ఆత్మకూరులోని శ్రీరాఘవేంద్ర కళాశాల, గూడూరులోని రత్నమ్మ ఒకేషనల్ కళాశాల,విద్యాలయ జూనియర్‌కళాశాల, కోటలోని సిధార్ధ కళాశాల, బోగోలులోని చాణిక్య జూనియర్ కళాశాల, నెల్లూరు రూరల్ ధనలక్ష్మీపురంలో గల బొల్లినేని ఒకేషనల్ జూనియర్ కళాశాల, వరిగొండ శాస్త్ర జూనియర్ కళాశాల, కావలిలోని శ్రీసాయి జూనియర్ కళాశాల, కోవూరులోని విజ్ఞానభారతిజూనియర్ కళాశాల, శివసాయి జూనియర్ కళాశాలల యాజమాన్యం వెంటనే అఫిలియేషన్ ఫీజును చెల్లించాలని లేకుంటే అనుమతులు రద్దుచేస్తామని ఆయన హెచ్చరించారు.

## వైసీపీ ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి పెద్దపీట




**గుడ్లూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం గుడ్లూరులోని హైస్కూల్‌ల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థి చదువుకోవాలన్న దృఢసంకల్పంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి వినూత్న పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగానే అమ్మ ఒడి, నాడు-నేడు, వసతి దీవెన, విద్యాకానుక వంటి తదితర పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య దొరుకుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లతో విజ్ఞానం మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ, మండల జడ్పీటీసీ, తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంపీపీ, సర్పంచ్‌లు, ప్రధానోపాధ్యాయులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనకు తరలిన గుడ్లూరు టీడీపీ శ్రేణులు



**గుడ్లూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కందుకూరులో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా గుడ్లూరు టీడీపీ శ్రేణులు భారీ సంఖ్యలో చంద్రబాబు పర్యటనకు బయలుదేరి వెళ్ళారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న ఆదర్శంగా తీర్చిదిద్దేలా అంగన్‌వాడీ కార్యకర్తలు దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సౌజన్య అన్నారు. కోవూరులోని ఎన్ఎస్ఆర్ కాలనీ, పీఆర్ఆర్ కాలనీల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటించడమే కాకుండా రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భవతులు, బాలింతలు కేంద్రాల వద్దకు వచ్చి భుజించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.

## రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలి



**కోవూరు, డిసెంబరు 28 ప్రభాతవార్త:** ఎరువులు దుకాణాల్లో ప్రతి డీలర్ స్టాకు వివరాలతో పాటు రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలని ఉదయగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ తెలిపారు. కోవూరు మండలంలోని పలు ఎరువుల దుకాణాలను బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఊరియాను అధికంగా నిల్వ ఉంచుకోకుండా చూడడమే కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రమే ఎరువుల అమ్మకాలు సాగాలన్నారు. అదేవిధంగా నోటీసు బోర్డులో స్టాకు వివరాలు ధరల పట్టిక తప్పని సరిగా ఉండాలన్నారు. ఎక్కడైనా అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే అటువంటి సాపులపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, దగదర్తి మండల వ్యవసాయ అధికారి కరీమ్ ఉన్నారు.

## గీతాంజలిలో రంగవల్లుల పోటీలు



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బహుమతులు పంపిణీ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ మాట్లాడుతూ ఇటువంటి పోటీల వలన విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. అనంతరం ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ పోటీలకు సహకారం అందించిన డి. కుమార్‌స్వామి రెడ్డిని కళాశాల కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ. రామ్‌ప్రససాద్, డి. శ్రీనివాసరావు, కె. మోహన్‌రెడ్డి, ఏ. పద్మజారాణి, డి. లీలావతి, కె. లక్ష్మి ముఖ్యఅతిథులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డాక్టర్ టి. రవికుమార్, అధ్యాపకులు ఉన్నారు.

## కరోనా పట్ల ముందు జాగ్రత్తలు



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా నియంత్రణకు గానూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వార్డును బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. విజేత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా రోగి ఆసుపత్రికి వస్తే ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై మాక్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలు తప్పనిసరిగా మాస్కు ధరించి సామాజిక దూరం పాటించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కరోనా వ్యాధికి సంబంధించిన లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలో ఉన్న ఆసుపత్రికి వెళ్లి తగు పరీక్షలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధీహామి ఫీల్డ్ అసిస్టెంట్లకు సమీక్ష



**ఉదయగిరి డిసెంబర్ 28 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఉపాధీహామి పథకం ఫీల్డ్ అసిసె ంట్లకుసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్‌మాట్లాడుతు ఉపాధీహామి కూలీలకు ప్రతి రోజు హాజరు ఖచ్చితంగా హాజరు వేయాలని ప్రతి ఒక్కరికిపనికల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. చాలా వరకు అధార్ వెరిఫికేషన్ జరగలేదని దానివలన ఉపాధీ హామి పని కల్పించడం ఇబ్బందిగా ఉండడం వల్ల ఫెండింగ్ వర్కులను త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. ఎపిఒ శ్రీనివాసులు, గాజుల ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

**బిట్రగుంట, డిసెంబరు 28 ప్రభాతవార్త** బిట్రగుంట రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో బిట్రగుంట రైల్వే ఇన్స్‌టిట్యూట్, బిట్రగుంట బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీలను గ్రామ సర్పంచ్ గండూరు మంజుల, మండల విద్యాశాఖాధికారి జయంతిబాబులు ప్రారంభించారు. ఈ పోటీలు పురుషుల విభాగం, విద్యార్థుల విభాగంకు వేర్వేరుగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీలకు అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ సహాయ సహకారాలు అందిస్తుంది. ప్రారంభ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్గనైజర్ డాక్టర్ ఆనందసాగర్, వైసిపి నేత గండూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఈక్రాప్‌పై అవగాహన



**బిట్రగుంట, డిసెంబరు 28 ప్రభాతవార్త** మండల తహాశీల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రస్తుత సీజన్‌లో రైతులు సాగుచేస్తున్న పంటను ఈక్రాప్ యాప్‌లో నమోదు చేసేందుకు గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ వ్యవసాయ సహాయకులకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో మండల డిప్యూటీ తహాశీల్దార్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా విఆర్వోలు, విఎఎలు జాయింట్ కమిటీగా ఏర్పడి పంట నమోదు చేయాలన్నారు. మండల వ్యవసాయ శాఖాధికారిణి విజయలక్ష్మి మాట్లాడుతూ ఈక్రాప్ వల్ల రైతులకు ఒనగూరే ప్రయోజనాలపై అవగాహన కల్పించి చైతన్యపర్చాలని సూచించారు. సమావేశంలో రెవెన్యూ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ సహాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇంటిపన్నులు వసూలుకు కృషి చేయండి



**సీతారామపురం డిసెంబర్ 28ప్రభాతవార్త** పంచాయితీ నిదుల సమీకరణకు ఇంటిపను ్న వసూలు పై సచి వాలయం సిబ్బంది దృష్టిపెట్టాలని ఇన్‌చార్జి ఇఒపిఆర్‌డిఖాదర్‌భాషా పేర్కున్నారు.బుధవారం మండలంలోని బసినేనిపల్లి సచివాలయంను ఖాదర్‌భాషా సందర్శించి రికార్డులను,బయోమె ట్రిక్ రిజిష్టర్లను పరిశీలిం చారు.అనంతరం ఆయన మాట్లాడుతు ఎఫ్‌డబ్ల్యూపిసి కేంద్రాన్ని సక్రమంగా వినియోగిస్తు ఇంటిపన్నులు వసూలు చేసి పంచాయితీ ఆదాయానికి కృషి చేయాలని సూచించారు. సిబ్బంది ,వాలింటరీలు,బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు.ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పి రవీంద్ర,సచివాలయ సిబ్బంది,వాలింటరీలు పాల్గోన్నారు.

## విద్యాభివృద్దికి జగన్ బాటలు



**వరికుంటపాడు,డిశంబర్28,ప్రభాతవార్తః** విద్య ద్వారానే కుటుంబాలు,వ్యవస్తలు అభివృద్ధి చెందుతాయనే దృఢసంకల్పంతో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యాభివృద్దికి కృషిచేస్తున్నారని ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి.చంద్రశేఖరరెడ్డి అన్నారు.బుధవారం వరికుంటపాడు ఉన్నతపాఠశాలలో ఎం.ఇ.ఒ షావుద్దీన్,ప్రధానోపాద్యాయులు శ్రీనివాసులరెడ్డి ఆద్వర్యంలో జరిగిన 8వతరగతి విద్యార్దులకు ట్యాపులు పంపిణి కార్యక్రమానికి ఎం.ఎల్.ఎ మేకపాటి.చంద్రశేఖరరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మండలంలోని 8ఉన్నతపాఠశాలలు,3ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన 297మంది విద్యార్దులకు ట్యాపులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎం.ఎల్.ఎ మాట్లాడుతు ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి కుటుంభం విద్యా భివృద్ధికోసం ఎంతో కృషిచేసిందని తన అన్న మేకపాటి.రాజమోహనరెడ్డి నవోదయ విద్యాలయం, ఇంజ నీరింగ్ కాలేజ్ స్తాపించి ఎంతోమంది విద్యార్దులకు మేలుచేశారన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి కూడా తన తండ్రికి మించి సంక్షేమ పదకాలు చేపట్టి విద్యకోసం ఎనలేని కృషిచేస్తున్నారన్నారు.నాడు,నేడు పదకంతో ప్రభుత్వ పాఠశాలల ప్రవేటు పాఠశాలలకు ధీటుగ తీర్చిదిద్దారన్నారు.ఈకార్యక్రమంలో జట్.పి.టి.సి సభ్యులు రావెళ్ళ .నాగేంద్ర,సర్పంచ్ దిలీప్‌కుమార్,ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు,తహసిల్‌దార్ అబ్దుల్ హామీద్,సొసైటి అధ్యక్షులు కామేపల్లి.వెంకటరత్నం,మండల కన్వీనర్ అంద్రా.బాలగురవారెడ్డి,వైస్.ఎం.పి.పి దేవనబోయిన. మధు,వివిద పాఠశాలల ప్రధానోపాద్యాయులు,విద్యార్దిని,విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సామాజిక తనిఖీ బహిరంగసభ

వరికుంటపాడు,డిశంబర్28,ప్రభాతవార్తః ఉపాదిహామీపదకం 13,14వ విడతలకు సంబందించి మండలస్తాయి సామాజిక తనిఖీ బహిరంగసభ గురువారం ఉదయం 10గంటలకు ఎం.పి.డి.ఒ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు తెలిపారు.

## బాధితకుటుంబంలోని విద్యార్థులకు ఆర్థికసాయం అందజేత



**నెల్లూరు,డిసెంబరు28 ప్రభాతవార్త-విద్య** గత మూడు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాదితో బాధపడుతూ ఆర్థికంగా చిన్నాభిన్నమైన ఓ కుటుంబానికి అక్షయపౌండేషన్ ఆర్థికసాయాన్ని అందజేసింది. నగరంలోని స్థానిక పెద్ద బజారు,కోటమిట్ట ప్రాంతానికి చెందిన షేక్.మునీర్ భార్య గత మూడు సంవత్సరాలుగా క్యాన్సర్‌తో బాధపడుతు ఆర్థికంగా ఇబ్బందులు పడున్నారు. వారి ఇద్దరు పిల్లలకి స్కూల్ ఫీజులు కూడా కట్టలేక కష్టపడుతు న్నారన్న సమాచారాన్ని తెలుసుకున్న అక్షయ పౌండేషన్ అధ్యక్షులు అనుమకొండ నరేంద్రనాధ్ విద్యార్థులు చదువుతున్న పెద్దబజారులోని విశ్వోదయ ఇంగ్లీషుమీడియం పాఠశాల కరస్పాండెంట్ వెంకటాద్రిని కలిసి పరిస్థితిని వివరించారు. అనంతరం ఆయనకు ఇద్దరు చిన్నారుల స్కూలు పీజుల నిమిత్తం రూ.23000 వేలను చెక్కురూపంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు అనుమకండ నరేంద్రనాధ్ మాట్లాడుతు క్యాన్సర్‌తో బాదడపుతన్న మునీర్ కుటుంబం పిల్లలకి ఫీజులు కట్టలేక ఇబ్బ ందులు పడుతున్నారన్న విషయం తమకు తెలిసందన్నారు. వారిని ఆదుకుని చిన్నారులను చదువుల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఇద్దరుచిన్నారులకు ఫీజు మెత్తం రూ.23000 చెల్లించటం జరిగిందన్నారు. తాము అడిగిన వెంటనే విద్యార్థుల ఫీజుల్లో రాయితీలు ఇచ్చి తమకు సహరించిన పాఠశాల నిర్వాహకులు వెంకటాద్రికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే మునీర్ భార్య చికిత్స విషయంలో కూడా తాము అండగా ఉం టామని హామీ ఇచ్చారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని రానున్న రోజు ల్లో మరిన్ని నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి నరేంద్రబాబు, కోశాదికారి వడ్లమూడి సతీష్, సభ్యులు షేక్.అల్తాఫ్ పాల్గొన్నారు.

## అనాధ బాలికకు నూతన వస్త్రాలు అందజేసిన డాక్టర్ సుబ్బారెడ్డి, పద్మజ



**కావలి, డిసెంబరు 28 ప్రభాతవార్త** కావలి పట్టణ బుడమగుంట గిరిజన ప్రాంతానికి చెందిన తల్లిదండ్రులు లేని చిన్నారి మహిమకు కా వలి పద్మజ నర్సింగ్ హోమ్ డాక్టర్లు సుబ్బారెడ్డి, పద్మజ దంపతులు బుధవారం నూతన వస్త్రాలుఅందజేశారు. కావలి సంయుక్త సేవా సంస్థ అ నాధ బాలిక మహిళ సంరక్షణ బాధ్యతలు చేపట్ట డంతో ఆ చిన్నారికి నూతన సంవత్సరం, సం క్రాంతి పండుగలను పురస్కరించుకొని నూతన వస్త్రాలు, ఫ్యాన్సీ వస్తువులను డాక్టర్ సుబ్బా రెడ్డి,డాక్టర్ పద్మజలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంయుక్తసేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, చిన్నారి మహిమ అమ్మమ్మ యశోద, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 10 విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు




**నెల్లూరు,డిసెంబరు 28 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు జిల్లా అపస్మా ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభాపరీక్షలు నిర్వహించనున్నామని అపుస్మా జిల్లా అధ్యక్షులు నేతనూతల శ్రీధర్‌పేర్కొన్నారు. బుధవారం నగరంలోని అపుస్మా కార్యాలయంలో జరిగిన బ్రోచర్ ఆవిష్కరణలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కీర్తశేషులు మనోహర్‌రెడ్డి జ్ఞాపకార్థం గత ఏడు సంవత్సరాలుగా ఈ ప్రతిభా పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. 10 విద్యార్థులకు మూడు దశల్లో లెక్కలు, సైన్స్, సాంఘీకశాస్త్రం వంటి వాటిలో పరీక్షలు జరుగుతాయన్నారు. దాదాపు జిల్లాలోని 5000మంది ఈ ప్రతిభా పరీక్షల్లో పాల్గొనేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తునా ్నమని తెలిపారు. అనంతరం పరీక్షలకు సంబందంచిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రమణయ్య, జిల్లా కార్యదర్శి వెంకటరామయ్య, కోశాదికారి కృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు రామ్మెహన్‌రెడ్డి, వివిధ నియోజకవర్గాల అధ్యక్షుల పాల్గొన్నారు.

## నగరంలో విక్రయాలుప్రారంభించిన ఎథర్

**నెల్లూరు,డిసెంబరు 28 ప్రభాతవార్త-విద్య** దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన విద్యుత్ స్కూటర్ తయారీ సంస్థ ఎథర్ ఎనర్జీ నగరంలో వారి విక్రయాలు ప్రారంభించటం గర్వకారణమని కం పెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంస్థ నిర్వాహకులు రవ్నీత్ పో కేలా మాట్లాడుతు తమ నూతన రిటైల్ అవుట్‌లెట్ ఎథర్‌స్పేస్‌ను నగరంలోని స్థానిక మాగుంటలేఅవుట్‌లో ఆర్కెడ్ భాగ స్వామ్యంతో త్వరలో ప్రారంభించనున్నామన్నారు. రాష్ట్రంలో ఇదినాల్గవ అవుట్‌లెట్ అన్నారు. విజయ వాడ, విశాఖపట్నం, తిరుపతిల్లో ప్రస్తుతం విక్రయాలు సాగిస్తున్నా మన్నారు. తమ వద్ద ఎంతో ఆదరణ పొందిన 450ఎక్స్, 450 ప్లస్ బైకులు రెస్టురైడ్‌కు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యుత్ వినియోగ దారులకు వాహనాల పట్ల అవగాహన కల్పించేందుకు, తాము ప్రత్యేక చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు.అలా గే తాము ప్రారంభించిన అన్నీ ప్రాంతాల్లో వినియోగదా రుల నుండి విపరీతమైన ఆదరణ లబిస్తుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా తమ సేవలు విస్తరించనున్నామన్నారు. ఆర్కేడ్ ఆటో ప్రైవేట్ లిమిడెట్ డైరెక్టర్ తేజ్ మాట్లాడుతు ఎథర్ ఎనర్జీతో బాగస్వాములుకావటం సంతోషంగా ఉందన్నారు. విద్యుత్ వాహనాలు రానున్న రోజుల్లో వాహణ రంగాన్ని మార్చబోతున్నాయని పేర్కొన్నారు. తమ వాహనాలను విక్రయించటంతోపాటూ చార్జింగ్ సదుపాయాలు,వారంటీ, బ్యాటరీ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నా మన్నారు. సంస్థ ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

**LOST**

I, MOHMED SALMAN SHAREEF S/o SK.MD KHAYYUMUDDIN residing at 26/ 3/ 631, Jyothi Nagar, 4th Street, Vedayapalem, Nellore, SPSR Nellore Dt, AP. I have last my original SSC Marks Memorandum Cum Pass Certificate (Roll No.0511277)and Intermediate Pass Certificate Cum Memorandum of Marks (Register No.0908219956) has been lost by me, while shifting from one place to another place. If anyone found please inform at the above address (or) Call : 9492678619.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



**సైదాపురం, డిసెంబరు 28, పభాతవార్త:** మండల పరిధిలోని రామసాగరం గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచు ముత్తుకూరు వెంకటరత్నమ్మ బుధ వారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విద్యార్థులకు మంచి కార్యక్రమాలు అమలు చేస్తుందని, అందులో ఉచిత ట్యాబ్‌ల పంపిణీ ఒకటన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్సులకు నియామక ఉత్తర్వులు



**నెల్లూరు డిసెంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** గత 2020లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో విడుదల చేసిన స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి విడుదల చేసిన నోటి ఫికేషన్ ప్రకారం మెరిట్ లిస్టును తయారు చేశారు. కోర్టు కేసుల వలన ఆ పోస్టులను అప్పట్లో భర్తీ చేయలేదు. కోర్టు కేసు పరిష్కారం కావడంతో ఇప్పుడు డీఎం హెచ్ ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య మెరిట్ లిస్టును విడుదల చేసి కౌన్సిలింగు చేపట్టి 111 మంది స్టాఫ్ న ర్సులకు బుధవారం పోస్టింగ్ ఇచ్చారు. కౌన్సిలింగును సైతం ఒకే పెద్ద హాల్లో అందరి ముందు పారదర్శకంగా నిర్వహించి మెరిట్ ప్రకారం కోరుకున్న పిహెచ్‌సీలో (ప్రాధమిక ఆరోగ్య కేంద్రం)లో ఉద్యోగాల్లో చేరేందుకు నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఎట్టకేలకు ఉద్యోగాలు కల్పించడంతో నర్సింగ్ సిబ్బంది డీఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## సాంకేతిక విద్యాభివృద్ధికే ట్యాబ్‌లు పంపిణీ



**చేజర్ల, డిసెంబర్28ప్రభాతవార్త:**విద్యార్థుల్లో సాంకేతిక పరమైన విద్యను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ట్యాబ్‌లను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పంపిణీ చేశారని చేజర్ల జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్ధసారధి పేర్కొన్నారు. బుధవారం చేజర్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విద్య, వైద్యం కోసం ఎంతో వెచ్చిస్తున్నారన్నారు. జగనన్న విద్యాకానుక, నాడు-నేడు కార్యక్రమాల కింద పాఠశాలల్లో అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్ది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో విద్యపట్ల ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించిన విషయాలు అర్థంకాకపోయినా బైజూస్ యాప్ ద్వారా సందేహాలను నివృత్తి చేసేందుకు ట్యాబ్‌లను కొనుగోలు చేసి విద్యార్థులకు అందజేశారన్నారు. తరగతి గదులను కూడా డిజిటలైజేషన్ చేసే ఆలోచన కూడా జగన్మోహన్‌రెడ్డి ఉనా ్నరన్నారు. పేదవాడికి ట్యాబ్ కొనడం ఖర్చుతోకూడుకున్న వ్యవహారం అయినందున ప్రభుత్వం వాటిని అందజేస్తుందన్నారు. ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైఫై సౌకర్యం లేకుండానే బైజూస్ పనిచేసేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఎంపిపి బాలిరెడ్డి రమాదేవి మాట్లాడుతూ ట్యాబ్‌లను విద్యార్థులు దుర్వినియోగం చేయకుండా సక్రమంగా వాడుకోవాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడాలన్నారు. మండలంలోని వావిలేరు, ఎన్‌వికండ్రిక , కొల్లపనాయుడుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలతోపాటు మాముడూరు, తూర్పుపల్లి, చేజర్ల, తూర్పుకంభంపాడు , నాగులవెలటూరు , ఆదూరుపల్లి ఉన్నతపాఠశాలలు, అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ని విద్యార్థులకు వీటిని అందించారు. చేజర్ల ఎంఇఒ పంచాగ్నుల కళాధర్ , జిల్లా వైఎస్ఆర్‌సిపి ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, చేజర్ల పిఎసిఎస్ అధ్యక్షుడు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, ఎంపిడిఒ ఎన్.విజయలలిత, చేజర్ల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.హైమావతి, పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం



**నెల్లూరు,డిసెంబరు 28 ప్రభాతవార్త-విద్య** షుగరువ్యాదిపై విద్యార్థులకు అవగాహన కల్పించటంలో భాగంగా విజిఆర్ డయాబెటిక్ హాస్పిటల్ యాజమాన్యం నగరంలని స్థానిక వనంతోపు సెంటర్‌లో వ్యాసరచన పోటీలను నిర్వహించింది. సుమారు 250మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా వనంతోపు సెంటర్‌లోని శ్రీచైతన్య పాఠశాల ప్రధానశాక విద్యార్థులు 12మంది విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలకు హాస్పిటల్ యాజమాన్యం ప్రశంసా పత్రాలతోపాటు జ్ఞాపికలను అందించి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వి.కల్పన మాట్లాడుతు విద్యార్థులకు చిన్న తనంనుండే వ్యాధులు, వాటి నివారణ మార్గాలపై అవగాహన ఉండాలన్నారు. నేడు చాన్నారులు తీసుకుంటున్న కల్తీ ఆహారంతో చిన్నతనంలోనే అనేక రకాల రుగ్మతుల బారిన పడుతున్నారన్నారు. అందరికి ఇటువంటి వ్యాదులపై అవగాహన అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎజిఎం కొండారెడ్డి, డీన్ ఆంజనేయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడుతో పాఠశాలల అభివృద్ధి



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** రా ష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు ఊహించని విధంగా మార్పు చేసేలా నాడు-నేడు పథకంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడమే కాకుండా అమ్మఒడి పథకం, జగనన్న గోరుముద్ద, తదితర పథకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా బలోపేతం అయ్యేలా దృష్టి పెట్టారన్నారు. ప్రస్తుతం 8వ తరగతి విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం మరింత ఉండాలనే తపనతో కోట్లాది రూపాయలు వ్యయం చేసి వారికి ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేయడమే కాకుండా బైజూస్ ద్వారా విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాలను వెలికి తీసేలా ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారన్నారు. ఈ రాష్ట్రాన్ని 14 సంవత్సరాలు పరిపాలించిన చంద్రబాబు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి సారించిన దాఖలాలు లేవన్నారు. గడపగడపకు అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందజేసిన ఘనత కూడా ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ప్రతిపక్షాలు కేవలం తమ ఉనికిని కాపాడుకునేందుకే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారే తప్ప వారికి ఒరిగేదేమీ లేదన్నారు. ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఎప్పుడో ఆశీర్వదించారన్నారు. విద్యార్థులు ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వి. సుబ్బారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, హెచ్‌ఎం నరసింహమూర్తి లు ప్రసంగించారు.కోవూరు మండలంలోని పాటూరు, కోవూరు, గంగవరం, గుమ్మలదిబ్బ, పోతిరెడ్డిపాలెం, ఇనమడుగు, లేగుంటపాడు ప్రభుత్వ పాఠశాలలోని 676 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ ఎస్ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీకుమారి, ఉపసర్పంచ్ అహ్మద్, మోషా, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, రాజగోపాల్, నేతలు చిరంజీవి, కె. మల్లికార్జున, కె. ప్రసాద్, అంజన్‌రావు, విజయరెడ్డి, సాయియశ్వంత్‌రెడ్డి, జగదీష్, శ్రీధర్, ఉన్నారు.

## ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా వితరణ



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఎస్‌కే సమీరాకు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా 35 వేల రూపాయలు బాండు రూపంలో అందజేయనున్నట్లు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ బాలిక ఆరోగ్య పరిస్థితితో పాటు ఇంటి పరిస్థితులు కూడా ఆశాజనకంగా లేకపోవడంతో ట్రస్టు ద్వారా ఆ బాలికను ఆదుకోవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి వి. సుబ్బారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## కక్షసాధింపు తప్ప అభివృద్ధి శూన్యం



**నెల్లూరు డిసెంబర్ 28, ప్రభాత వార్త-వైద్యం** వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధించారే తప్ప నగరంలో అభివృద్ధి చేసింది ఏమి లేదని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ సతీమణి కోటంరెడ్డి.సంధ్య ఆరోపించారు. బుధవారం నగరంలోని 42,43 డివిజన్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమానికి సంధ్య ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆయా డివిజన్లలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజల గొంతు నొక్కడమే పనిగా వైసీపీ నేతలు పెట్టుకున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సైతం దారి మళ్ళించి వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు దోపిడీలకు పాల్పడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. ఇదేమిటని ప్రశ్నిస్తే వారిని హత మార్చేందుకు కూడా వైకాపా నేతలు వెనుకాడడం లేదని విమర్శించారు. ఆడబిడ్డలు ఇల్లు విడిచి బయటకు వెళ్తే తిరిగి వస్తారో రారో తెలియని అయోమయ పరిస్థితిలో తల్లిదండ్రులు ఎదురు చూడాల్సిన పరిస్థితి రాష్ట్ర, జిల్లావ్యాప్తంగా ఉన్నాయని మండిపడ్డారు. ఈ ప్రభుత్వంలో సామాన్యులు బతికే పరిస్థితులు లేవన్నారు. నగరంలో మూడున్నరేళ్ళలో ఎక్కడ కూడా అభివృద్ధి అన్న పదానికి కూడా నోచుకోలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుడు హయత్‌బాషా, నౌషాద్, జాకీర్, మస్తాన్, శ్రీదేవి, సాబీర్‌ఖాన్, ఇక్బాల్, ఉస్మాన్, రబ్బాని, హఫీజ్, కీర్తి వార్డు అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## సీఎంకు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం నేరమా?...



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నగరంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద ఘనంగా ముఖ్యమంత్రికి జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు బహుమతిగా వైఎస్ఆర్‌సీపీ మైనారిటీ నాయకులు, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ మున్వర్‌కు సంబంధించి కలర్స్ ప్లాజా బట్టల దుకాణం ముందు భాగంలో ఉన్న మెట్లెలను పగులకొట్టి ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తపరిచారు. బుధవారం ఉదయం డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ మున్వర్, వైసీపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కలర్స్ ప్లాజా బట్టల దుకాణాన్ని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు దొంగల లాగా అర్ధరాత్రులు పగులకొట్టారని తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకుడు, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ మున్వర్ వైఎస్ఆర్‌సీపీ ఆవిర్భావం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వెంట నడిచినటువంటి వ్యక్తిని ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. ఇటీవల జరిగిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పేద మహిళలకు చీరల పంపిణీ చేసిన పాపానికి మున్సిపల్ అధికారులు సయ్యద్ మున్వర్ దుకాణాన్ని కూల్చివేయడానికి రావడం మంచి పద్ధతి కాదన్నారు. విషయం తెలుసుకుని వెంటనే నేను మా పార్టీ కార్పొరేటర్లు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు ఇక్కడికి వచ్చి అధికారులను నిలదీస్తే మాకు ఎవరో ఫోన్ చేశారు అని పొంతన లేని సమాధానాలు చెప్పి అక్కడ నుంచి అధికారులు జారుకున్నారని తెలిపారు. కాలువ పూడికలు తీయాలనుకుంటే అన్ని దుకాణాల ముందు పగులకొట్టాలనే కానీ మున్వర్ దుకాణం ముందే ఎందుకు పగులకొట్టారని ప్రశ్నించారు. పక్కనే 25 అడుగుల రోడ్డులో 7అంతస్థుల భవనం నిర్మాణం జరుగుతుంటే దాని మీద అనేక ఫిర్యాదులు వస్తే కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం కళ్ల మూసుకుని పోయాయా అని తీవ్రంగా ఆరోపించారు. మున్వర్‌కు సంబంధించిన ఈ ఆస్తి ఆక్రమణ కాదని, ప్రభుత్వ ఆస్తి కాదని, చిన్నపాటి లోపం కూడా లేదని వివరించారు. అయితే కేవలం జగనన్న జన్మదిన రోజున కేక్ కట్ చేసి, పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన పాపానికి మంచి బహుమానము మున్సిపల్ అధికారులు ఇచ్చారన్నారు. వీటన్నింటికి కారణం వెనుక నుంచి ఎవరు నడిపించారో మీ అందరికి తెలుసునన్నారు. మా జోలికొచ్చిన అధికారి ఎవ్వరూ కూడా ఇప్పటివరకు బాగుపడలేదని, ప్రశాంతంగా జిల్లా వదిలి వెళ్లలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ కోసం పని చేసిన ఏ నాయకుల మీద, కార్యకర్తల మీద అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మేమందరం రాజన్న భక్తులం, జగనన్న సైనికులం, జగన్మోహన్‌రెడ్డి కోసం ప్రాణాలు సైతం అర్పించేదానికి సిద్ధంగా ఉన్నటువంటి వ్యక్తులమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రతి జన్మభూమి కమిటీల మీటింగులో మా మీద కేసులు, కౌన్సిల్ మీటింగ్‌లో కేసులు, అలాగే రౌడీషీట్లు, అన్ని భరించుకుంటే మా కష్టంతో గద్దెనెక్కిన కొంతమంది దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారన్నారు. నెల్లూరు నగరంలో ఏమి జరుగుతుందో తెలుసుకుని పార్టీ కోసం కష్టం చేస్తున్న వారికి అన్యాయం జరగకుండా దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నటువంటి వారి మీద కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని జగనన్నను, జిల్లా పార్టీ పెద్దలను విజ్ఞప్తి చేసుకుంటున్నామన్నారు. కార్పొరేటర్లు, నాయకులు దామవరపు రాజశేఖర్, ఇంతియాజ్, గోగుల నాగరాజు, నాయకులు మున్వర్, హాజీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లు అందజేసిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి, డిసెంబరు 28 ప్రభాతవార్త** కావలి పట్టణ పాతవూరు మున్సిపల్ హైస్కూలులో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి బైజూస్ ట్యాబ్స్ అందజేశారు. బుధవారం మున్సిపల్ పాఠశాలకు వైసిపి నేతలతో ఎమ్మెల్యే వెళ్లి విద్యార్థులకు ట్యాబ్స్ అందజేసి జగన్ మామ పంపారని తెలిపారు. వి ద్యార్థులు బాగా చదువుకోవాలని, ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని ఎమ్మెల్యే కోరారు.ఎమ్మెల్యే వెంట కావలి ఎయం సి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైసిపి పట్టణ మాజీ మహిళా అధ్యక్షురాలు పొనుగోటి అనూరాధ, వైసిపి నేతలు జనిగర్ల మహేంద్ర యాదవ్, షాహుల్ హమీద్, దామిశెట్టి సుధీర్‌నాయుడు, కలగయ్య. నాయబ్‌రసూల్, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీసాయి మహావిద్యాలయ విద్యార్థులను అభినందించిన కలెక్టర్



**నెల్లూరు,డిసెంబరు28 ప్రభాతవార్త-విద్య** ఆంధ్రప్రదేశ్ తైక్వాండోదు అసోసియేషన్ ఆద్వర్యలో డిసెంబరు 24నుండి ఒంగోలులో నిర్వహించిన 25వ ఏటిపి జాతీయ ఐటిఎఫ్ తైక్వాండ్‌డో చాంఫియన్ షిప్ పోటీల్లో పాల్గొని నగరంలోని స్థానిక శ్రీసాయి మహావి ద్యాలయ విద్యార్థులు ఏ. ఈషా ప్రగతి, పి.యశోవర్ధన్‌లు ఉత్తమ ప్రతిభను కనపరిచి బంగారు పతకాలను కైవశం చేసుకున్నారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన చిన్నారులు బుధవారం జిల్లా కలెక్టర్ కెవిఎన్. చక్రధర్‌బాబును మర్యదపూర్వకంగా కలుసుకున్నారు. నగర క్రీడాకారులు జాతీస్థాయి పోటీల్లో ప్రథమబహుమతి సాధించటం గర్వకారణమని కలెక్టర్ తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ టి.నారాయణ మాట్లాడుతు తమ విద్యార్థులకు చదువుతోపాటూ క్రడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. తమ విద్యార్థులు జాతీయస్థాయి పోటీల్లో విజేతలుగా నిలువటం అభినందనీయమన్నారు. పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అధినేత పర్యటనతో తెలుగు తమ్ముళ్లు హుషారు



**గుడ్లూరు, కందుకూరు (ప్రభాతవార్త)** చంద్రబాబు ఇదేమి ఖర్మ కార్యక్రమంలో పాల్గొనేందుకు నెల్లూరు జిల్లా కందుకూరు బుధవారం సాయంత్రం వచ్చారు. ఆయనకు తెలుగుదేశం నేతలు ఘనస్వాగతం పలకగా ప్రజానీకం బ్రహ్మరథం పట్టారు. పట్టణం పసు పు మయంగా మారింది. తెలుగు తమ్ముళ్ల ఎన్నడూ లేని విధంగా హుహారుగా కనిపించారు. జాతీయ పార్టీ కార్యదర్శి చంద్రబాబు పర్యటన తెలుగు త మ్ముళ్లలో జోరునింపింది. జనం భారీ తరలి రావ డంతో నేతలు ఉబ్బితబ్బిబు అయ్యారు. ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు జనసమీకరణ చేపట్టారు. అ తను బాధ్యతలు స్వీకరించి ఏడాది తరువాత స్వయంగాఅధినేత రావడంతో పట్టుదలతో అన్ని మండల, గ్రామీణ ప్రాంతాల నుండి తెలుగు దేశం కార్యకర్తలు జనసమీకరణకు నాగేశ్వరరావు కృషి చేశారు. ఆయనతో పాటు ఇంటూరి రాజేష్ కూడాపాలు పంచుకున్నారు. కాగా చంద్రబాబు ప్రసంగంలో ప్రభుత్వ అధినేత వైఎస్ జగన్‌పై చేసిన వ్యా ఖ్యలు తమ్ముళ్లలో ధైర్యాన్నినింపాయి.ఇప్పటి నుం చి తెలుగుదేశం కార్యకర్తలను ఎన్నికలకు సమాయ త్తం చేస్తూ ఆయన ప్రసంగం కొనసాగింది. తన ప్రసంగాలలోస్థానిక సమస్యలతో పాటు వైసీపి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తడం అందరినీ ఆకట్టుకుంది. ప్రజలకు అభివాదం చేస్తూ పలువురితో ఆయన ముచ్చటించారు. సమస్యలపై ఎకరువు పెట్టారు. వయోవృద్దులు, వికలాంగులు, నిరుద్యోగ యువత, ఉద్యోగుల కష్టాలు ఎస్సీ,ఎస్టి, మైనార్టిలకు గతంలోఉన్న పథకాలను నేటి ప్రభుత్వం తొలగించడంపై చంద్రబాబు మాట్లాడటం అందరినీ ఆకట్టుకున్నాయి. చివరగా కందుకూరు నియోజకవర్గంకు సంబంధించి అనేక సమస్యలను ఎత్తి చూపారు. అధికారంలోకి రాగానే కందుకూరును ప్రకాశం జిల్లాకు కలుపుతామని హామీ ఇచ్చారు. రామాయపట్నం నౌకాశ్రయం తనహయాంలోనే శంఖుస్థాపన జరిగిందని గుర్తు చేశారు. పోరుమా మిళ్ల-సింగరాయకొండ జాతీయ రహదారి ఏర్పాటుకు తాను నిధులు మంజూరు చేయించినట్లు వివరించారు. పట్టణంలోని జిప్లస్ 3 గృహాలను నిర్మించినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో పార్టీలో యువతకు తగిన ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. ఈ ప్రసంగంలో ఇంటూరి బ్రదర్స్‌ను ఇతర తెలుగుదేశం నేతలను ఆయన మెచ్చుకున్నారు.

**పట్టు సాధించిన ఇన్‌చార్జి...**టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు పార్టీలో తన పట్టును నిలుపుకున్నారు. చంద్రబాబు పర్యటనలో జన సమీకరనలో ఆయన సఫలీకృతమయ్యారు. భారీ ర్యాలీ నిర్వహించి అటు ప్రజలలోను ఇటు పార్టీలోనూ పేరు సంపాదించుకున్నారు.

## చంద్రబాబు పర్యటన కేక పుట్టించేలా నేతల ప్లాన్ ఆఫ్ యాక్షన్



**కావలి, డిసెంబరు 28 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కావలి పర్యటన దద్దరిల్లేలా, కేక పుట్టించేలా టిడిపి నేతలు బుధవారం సాయంత్రం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి నివాసంలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తాళ్ళపాక రమేష్‌రెడ్డి, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని రామారావు, కురుకొండ రామకృష్ణ, టిడిపి నేతలు పనబాక కృష్ణయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, టిడిపి అబ్జర్వర్లు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## ఇంటూరి రాజేష్ భ్యారీ ర్యాలీ



**కందుకూరు డిసెంబరు28 ప్రభాతవార్త** నెల్లూరుపార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు పర్యటన కోసం ర్యాలీ నిర్వహించారు. అధినేతకు ఘనస్వాగతం పలికారు. చిలకలూరిపేట - కావలి వరకు సింగరాయకొండ నుంచి కందుకూరు పట్టణం వరకు స్వాగతం పలుకుతూ భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తన కార్యాలయం వద్ద తెలుగు తమ్ముళ్లకు పెద్ద ఎత్తున భోజన వసతి కల్పించారు.

## ప్రతి ఇంటికి తక్కువ ధరలతో ఎపిఫైబర్ నెట్



**బుచ్చి డిసెంబర్ 28 ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రతి ఇంటికి సరసమైన దరలతో ఎపిఫైబర్ నెట్ ద్వారా ఇంటర్‌నెట్ అవకాశాన్ని కల్పిం చాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఎపిఫైబర్ నెట్ జిల్లా మార్కెటింగ్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, మార్కెటింగ్ ఎగ్జికూ ్యటివ్ చంద్రలు సూచించారు.బుచ్చిరెడ్డిపాళెంలో బుధవారం కేబుల్ ఆపరేటర్ల సమావేశంలో వారు మాట్లాడుతు సిఎం ఆదేశాల మేరకు సామాన్యులకు కూడా అతి తక్కువ ధరలకే 199 రూపాయలకే ఇంటర్‌నెట్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.మారుమూల ప్రాంతాలకు కూడా ఎపిఫైబర్ ద్వారా ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని అందించేలా అపరేటర్లు అందుబాటులో ఉం డాలని వారు పేర్కొ న్నారు. ప్రజలు అ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.నేటి విద్యావిధానంలో ఇంటర్‌నెట్ చాలకీలమైనదని,అలాగే సాఫ్ట్‌వేర్ రంగానికి,వ్యాపరరంగానికి చాలా ము ఖ్యమైనదని చెప్పారు. ఆపరేటర్‌ల అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతు బాక్స్‌ల కొరత ఉందని అందు బాటులో కి తేవాలని ఆయన మేనేజమెంట్‌ని కోరారు.ఈకార్య క్రమంలో ట్రెజరర్ సి.వి.ఆర్, ఆపరేటర్లు రవి, సుధీర్, సుబ్రహ్మణ్యం, మేహన్,కృష్ణ, వేమారెడ్డి,శ్రీను,ఇలియాజ్,హర్ష తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా మేనేజర్ సుబ్రహ్మణ్యాన్ని, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్రాలను ఆపరేటర్లు శా లువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## మెట్టప్రాంతంలో విద్యాభివృద్ధి మేకపాటి సోదరుల సొంతం



**వింజమూరు,డిసెంబర్28ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలో విద్యాభివృది మేకపాటి సోదరుల సొంతమని ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాలలో జరిగిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ఎల్గొన్నారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి కృషి చేసిన ఘనత తన సోదరుడు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, తనకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో మోడల్‌స్కూల్స్, కస్తూరీబాగాంధీ స్కూల్స్, డిగ్రీ కళాశాలలు, నవోదయ గురుకుల పాఠశాలలు ఇలా ఎన్నో విద్యాసంస్థలను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి , సంక్షేమంలో భాగంగా విద్య, వైద్యం కు పెద్ద పీట వేస్తూ తన పాలన కొనసాగిస్తున్నారన్నారు. పేదింటి పిల్లలు ఉన్నత విద్యను అభ్యసిస్తే ఆకుటుంబలో ఉద్యోగాలు సాధిస్తే ఆ కుటుంబం బాగుపడుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలల్లో లభించే విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని విధాలా అందించేందుకు కోట్లాదిరూ పాయలు నిధులు మంజూరు చేసి ఖర్చు పెడుతున్నా రన్నారు. నాడు-నేడు పథకం, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి విద్యార్థులను పాఠశాలలకు క్రమం తప్పకుండా వచ్చేవిధంగా చర్యలు చేపట్టారన్నారు .రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థలో రాబోయే మార్పులను గమనించి 8వ తరగతి నుంచి సిబిఎస్ సిలబస్‌ను ప్రవేశపెట్టి వారు మెరుగైన విద్యను అభ్యసించేందుకు ఈ ట్యాబ్‌లను సుమారు 680కోట్ల రూపాయల వ్యయంతో విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి బిడ్డ రాబోయే రోజుల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు. పేదలకు విద్యకు దూరం కాకూడదనే ధృడసంకల్పంతో జగన్న అనేక పథకాలను ప్రవేశపెట్టి వారికి అవసరమైన అన్ని వసతులను కల్పిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ముఖ్యమంత్రిని ఎన్నడూ మరువరాదన్నారు. ఆయన పదికాలాలపాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని ప్రజలు దీవించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలలకు అవసరమైన మరమ్మత్తులు, గ్రావెల్‌ను తోలించాలని కోరారు. వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ మాలకొండరావ్, ఎంపిడిఒ ప్రసన్నకుమారి, ప్రధానోపాధ్యాయులు సి. హెచ్. మాల కొండయ్య, చాకలికొండ ఆర్‌కె ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, వింజమూరు బాలకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారామయ్య, గుండెమడకల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ప్రభాకర్‌రెడ్డి, కాటేపల్లి ప్రధానోపాధ్యాయులు సి. హెచ్.రంతుల్లా, ఊటుకూరు ప్రధానోపాధ్యాయులు కనకారావు, సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావ్, సర్పంచ్ సృజన, మండల వైసిపి కన్వీనర్ రేవునూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు మద్దూరు చిన్నికృష్ణారెడ్డి, సోషల్‌మీడియా కన్వీనర్లు అంకినపల్లినర్సింహారెడ్డి, శివారెడ్డి, నాయకులు దాట్ల కృష్ణారెడ్డి, ఎం.రాజారెడ్డి, నీలంసంజీవరెడ్డి, సూరం వినోద్‌రెడ్డి,అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, గణపం పెదమాలకొండారెడ్డి, లెక్కల సుధాకర్‌రెడ్డి, కాటేపల్లి ఎంపిటిసి సభ్యులు పల్లా పురుషోత్తం , కలిగిరి సిఐ సాంబశివరావ్, స్థానిక ఎస్ఐ జంపానికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు .

## జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి క్యాలెండర్ ఆవిష్కరణ



**బుచ్చి డిసెంబర్ 28 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామా క్షితాయి క్యాలెండర్‌ను కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డిప్రసన్నకుమార్‌రెడ్డి ,జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు ఆవిష్కరించారు. ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాల కమండలి సభ్యులు తిరుమూరు సుప్రజ, గుమ్మా రఘరామయ్య, ఆమూలూరు విమల,గుంటూరు కామేశ్వరీ, ముంగరశి వకుమార్, ఎక్స్అఫిషియో సభ్యులు శ్రీశైలం శశిశేఖర్ శర్మ, దేవస్ధాన ప్రధానార్చకులు వి వి ఎస్ గంగాప్రసాద్, బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, నాయకులు యర్రంరెడ్డి గోవర్ద న్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, డాక్టర్ అల్లాబక్షు,యానాదిరెడ్డి,వైసిపి నాయకు లు,కార్యకర్తలు పాల్గొన్నారు.